◆ ADVT ◆
ఇక్కడ ప్రకటన
98700 06472 · need24.digital

NEED24 NEWS
हर ख़बर, हर शहर

నీడ్ 24 న్యూస్

ప్రతి వార్త, ప్రతి నగరం

◆ ADVT ◆
ఇక్కడ ప్రకటన
98700 06472 · need24.digital

DIGITAL E-PAPER

PRGI APPLICATION UNDER PROCESS
Application No. T/GJ/2026/0619/2304/1577

GST
GSTIN 24CINPG0564Q1ZT

UDYAM REGISTERED
UDYAM-GJ-14-0003714

◆ DIGITAL NEWS NETWORK ◆
భారత విశ్వసనీయ బహుభాషా డిజిటల్ న్యూస్ నెట్‌వర్క్
11+ Languages | 24×7 Live | e-Paper Daily

మా App డౌన్‌లోడ్ చేయండి
Download on the App Store
GET IT ON Google Play

www.need24.digital
info@need24.in
+91 98700 06472
FOLLOW US:

తేజ్ | సటీక్ | నిష్పక్ష | జనహిత్ మే | సచ్ కీ ఆవాజ్ | జన-జన్ కీ ఆవాజ్ | నిడర పత్రకారిత

TELANGANA | నీడ్ 24 న్యూస్ · ప్రతి వార్త, ప్రతి నగరం | 24 November 2026

POLITICS

శోభనాద్రిపురం బిజెపి నూతన అధ్యక్షుడిగా జంగిలి నాగరాజును ఎన్నుకున్నారు



శోభనాద్రిపురం బిజెపి శాఖలో జరిగిన అంతర్గత సమావేశంలో, గౌరవ శ్రీ బోడిగే వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో, జంగిలి నాగరాజు ఏకగ్రీవంగా కొత్త అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.

సమావేశంలో గ్రామ వార్డ్ సభ్యులుగా శ్రీనివాసచార్యులు, తాడూరి గణేష్ గారు, ముఖ్య కార్యవర్గ సభ్యులుగా తాడూరు పరమేష్ గారు, బోడిగే సురేష్ గౌడ్, బోడిగే వినోద్ గౌడ్, బోడిగే పవన్ గౌడ్, పెద్దబోయిన్ నరేష్ గారు, పోలేపల్లి నవీన్ గారు తదితరులు హాజరయ్యారు.

అదనంగా, బిజెపి శోభనాద్రిపురం శాఖలోని ముఖ్య సీనియర్ సభ్యులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొని, కొత్త నాయకత్వాన్ని స్వాగతించారు.

మీ జంగిలి నాగరాజు,
Need24 న్యూస్,
నల్గొండ సిటీ రిపోర్టర్.

— JANGILI NAGARAJU

LOCAL

జిల్లా పంచాయతీ ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం, ఆచంట, మొగల్తూరు, నరసాపురం, పెనుగొండ, పెనుమంట్రలో



జిల్లా పంచాయతీ అధికారి టి.విజయభాస్కర్ సోమవారం ప్రకటించిన ప్రకారం, పంచాయతీ ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం కల్పించబడింది.

రేపు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మంగళవారం రోజున, ఆచంట, మొగల్తూరు, నరసాపురం, పెనుగొండ, పెనుమంట్రలోని MPDO కార్యాలయాల్లో ఓటింగ్ జరుగుతుంది.

ఈ కార్యాలయాల్లో ఉద్యోగులు తమ ఆధార్ కార్డు, ఓటర్ ఐడీ, ఎన్నికల విధులకు సంబంధించిన ఉత్తర్వులు చూపించి బ్యాలెట్ ద్వారా ఓటు వేయవచ్చు.

ఈ చర్య ద్వారా పంచాయతీ ఎన్నికలలో ఉద్యోగులు తమ హక్కును సులభంగా వినియోగించుకోవచ్చు, తద్వారా ఎన్నికల ప్రక్రియలో పాల్గొనడాన్ని ప్రోత్సహించబడుతుంది.

— Mantha Bhanuprakash

LOCAL

కార్తీక పౌర్ణమి: 365 ఒత్తుల దీపంతో సంప్రదాయాన్ని వెలిగించు



కార్తీక పౌర్ణమి రోజున 365 ఒత్తుల దీపం వెలిగిస్తే? కార్తీక మాసం హరిహరులకు అత్యంత ప్రీతిపాత్రమైనది.

ఈ మాసంలో రేపు(మంగళవారం) కార్తీక పౌర్ణమి. ఈ రోజున నదీ స్నానం చేస్తే శ్రేష్ఠమని భక్తులు విశ్వసిస్తారు.

సాయంత్రం వేళలో ఇళ్లు, ఆలయాల్లో దీపాలు వెలిగించడం ఆచారంగా కొనసాగుతోంది. ఈ రోజున ఏడాదిలోని 365 రోజులకు ప్రతీకగా 365 వత్తులతో ప్రత్యేక దీపాన్ని వెలిగిస్తారు.

దీనితో ఏడాది పొడవునా దీపారాధన చేసిన పుణ్యఫలం లభిస్తుందని భక్తులు నమ్ముతారు.

— Mantha Bhanuprakash

కొండాపూర్‌లో నూతన చేయూత పింఛన్ల పంపిణీ



సిరికొండ: ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు మండలంలోని కొండాపూర్ గ్రామపంచాయతీలో స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో నూతన చేయూత పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీఓ ఫణిందర్, ఎంపీడీఓ సంతోష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కంచం లక్ష్మణ్, ఉపసర్పంచ్ బాదు పటేల్, మార్కెట్ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

రాంపూర్‌లో చేయూత పింఛన్ల పంపిణీ



సిరికొండ మండలం రాంపూర్ గ్రామంలో ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు సర్పంచ్ పవార్ ప్రవీణ్ ఆధ్వర్యంలో చేయూత పింఛన్లు పంపిణీ చేశారు. ఎంపీడీఓ సంతోష్ లబ్ధిదారులకు పింఛన్లు అందజేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంచం లక్ష్మణ్, INTUC అధ్యక్షుడు జెల్ల సతీష్, పంచాయతీ కార్యదర్శి, జూనియర్ అసిస్టెంట్ సుదర్శన్, కారోబారి, గ్రామస్తులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

— M.SHIVA KUMAR

రూ.2 కోట్లతో నిర్మిస్తున్న రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్



నేరడిగొండ: మండలంలోని బోథ్ రోడ్డు నుంచి బుద్దికొండ వరకు తేజాపూర్ మీదుగా రూ.2 కోట్లతో నిర్మిస్తున్న రోడ్డు పనులను సోమవారం సాయంత్రం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పరిశీలించారు. ఈ రహదారితో పలు గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని తెలిపారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచించారు. గ్రామాలకు రోడ్లు, విద్య, వైద్యం కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

— M.SHIVA KUMAR

అర్జునీ—మారుగూడ వాగుపై బ్రిడ్జి నిర్మించాలని వినతి



గాదిగూడ మండలం అర్జునీ-మారుగూడ గ్రామాల మధ్య ఉన్న పెద్ద వాగుపై శాశ్వత బ్రిడ్జి నిర్మించాలని TAGS జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు. వర్షాకాలంలో రాకపోకలు నిలిచిపోయి విద్యార్థులు, రైతులు, గర్భిణులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే నిధులు మంజూరు చేసి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని జిల్లా అధ్యక్షుడు కుమ్రా బీంరావ్ కోరారు.

బోథ్: బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోండి: సత్యనారాయణ



బోథ్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ జీవిత బీమా పథక దరఖాస్తు ప్రక్రియను మార్కెట్ కమిటీ ఛైర్మన్ సత్యనారాయణ పరిశీలించారు. పథకంపై స్థానికులకు అవగాహన కల్పించారు. ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిందని, దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

— M.SHIVA KUMAR

ADB: చెల్లెలిపై దాడి చేసిన అన్నకు జైలు శిక్ష



సొంత చెల్లెలిపై కట్టెతో దాడి చేసి గాయపరిచిన కేసులో సోనాల గ్రామానికి చెందిన తుల దేవేందర్ (45)కు బోథ్ కోర్టు నెల రోజుల సాధారణ జైలు శిక్షతో పాటు రూ.500 జరిమానా విధించింది. బాధితురాలి ఫిర్యాదుతో 2023లో పోలీసులు కేసు నమోదు చేసి ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. విచారణలో నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి కుంభ సందీప్ ఈ తీర్పు వెలువరించారు. కేసులో కృషి చేసిన పోలీసు, కోర్టు సిబ్బందిని SP అఖిల్ మహాజన్ అభినందించారు.

— M.SHIVA KUMAR

అన్నకు జైలు శిక్ష



సొంత చెల్లెలిపై కట్టెతో దాడి చేసి గాయపరిచిన కేసులో సోనాల గ్రామానికి చెందిన తుల దేవేందర్ (45)కు బోథ్ కోర్టు నెల రోజుల సాధారణ జైలు శిక్షతో పాటు రూ.500 జరిమానా విధించింది. బాధితురాలి ఫిర్యాదుతో 2023లో పోలీసులు కేసు నమోదు చేసి ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. విచారణలో నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి కుంభ సందీప్ ఈ తీర్పు వెలువరించారు. కేసులో కృషి చేసిన పోలీసు, కోర్టు సిబ్బందిని SP అఖిల్ మహాజన్ అభినందించారు.

— M.SHIVA KUMAR

ఇచ్చోడ:రూ.7 కోట్లతో విద్యా సంస్థల అభివృద్ధికి శ్రీకారం



డిగ్రీ కళాశాలను పీజీ కళాశాలగా మారుస్తాం: బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఇచ్చోడ మండల కేంద్రంలో రూ.2 కోట్లతో డిగ్రీ కళాశాల, రూ.5 కోట్లతో ZPSS పాఠశాల నూతన భవనాల నిర్మాణానికి కేటాయించిన స్థలాలను సోమవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీ కళాశాలను పీజీ కళాశాలగా అభివృద్ధి చేస్తామని, ZPSS పాఠశాలను అన్ని సౌకర్యాలతో నిర్మిస్తామని తెలిపారు. తాను చదువుకున్న పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని, విద్యాభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

— M.SHIVA KUMAR

దామనపల్లిలో వైసీపీ అధికారిక అభ్యర్థి కాసులమ్మే పార్టీ నిర్ణయానికి కట్టుబడి కార్యకర్తలు పనిచేయాలి: చంటిబాబు



దామనపల్లి పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం బలపరిచిన అధికారిక అభ్యర్థి వంతల కాసులమ్మ మాత్రమేనని చంటిబాబు స్పష్టం చేశారు. పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా రెబల్ అభ్యర్థులుగా పోటీలో ఉన్నవారు వైసీపీ పేరు, జెండాలను ఉపయోగిస్తూ ప్రజలను అయోమయానికి గురిచేయవద్దని సూచించారు.

పార్టీ అధిష్టానం తమకు మద్దతు తెలిపిందని చెబుతున్న వారు అందుకు సంబంధించిన ఆధారాలు, పత్రాలను బహిరంగపరచాలని డిమాండ్ చేశారు. నిజమైన జగన్ అభిమానులు పార్టీ నిర్ణయాన్ని గౌరవించి వంతల కాసులమ్మ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పుడు కొత్త హామీలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఉద్యోగాలు, అభివృద్ధి పనులు, ఇతర హామీల పేరుతో ఓటర్లను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్న వారిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చంటిబాబు కోరారు.

— Reporter Lammasingi Raju

బతునూరులో పొత్తూరు రాజులమ్మ ఇంటింటి ప్రచారం గాలికొండ పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తా: సర్పంచ్ అభ్యర్థి రాజులమ్మ



గూడెంకొత్తవీధి మండలం గాలికొండ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో వైసీపీ బలపరిచిన అభ్యర్థి పొత్తూరు రాజులమ్మ బతునూరు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.తాను సర్పంచ్‌గా ఎన్నికైతే పంచాయతీ పరిధిలో తాగునీరు, రహదారులు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని పేర్కొంటూ ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని ఓటర్లను కోరారు.ఈ ప్రచారంలో స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

— Reporter Lammasingi Raju

నేరడిగొండ సమస్యలపై కలెక్టర్‌కు మూడు వినతిపత్రాలు అందజేత.



నేరడిగొండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల శిథిలావస్థ, పశు వైద్యశాల నూతన భవన నిర్మాణం, జాతీయ రహదారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సామాజిక కార్యకర్త సాబ్లే సంతోష్ సింగ్, బొంతుకుల శ్రీను సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు మూడు వినతిపత్రాలు సమర్పించారు. సమీకృత ప్రభుత్వ కార్యాలయ సముదాయం నిర్మించాలని, పశు వైద్యశాలకు కొత్త భవనం ఏర్పాటు చేయాలని, హైవేపై సర్వీస్ రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, ఫ్లైఓవర్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.

— M.SHIVA KUMAR

అదిలాబాద్ ప్రజావాణిలో ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నం

ఆదిలాబాద్ కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఓ వ్యక్తి ఆత్మహత్యకు యత్నించడం కలకలం రేపింది. బోరజ్ మండలం మాండగాడ గ్రామానికి చెందిన దేవన్న భూ వివాదం నేపథ్యంలో అధికారులకు సమస్యను విన్నవించేందుకు ప్రజావాణికి వచ్చాడు. ఒక్కసారిగా మందు తాగాడు. గమనించిన స్థానికులు, పోలీస్ సిబ్బంది వెంటనే ఆటోలో రిమ్ము తరలించారు.

— M.SHIVA KUMAR

గ్రామాభివృద్ధికి కృషి చేస్తా.. ఇంటింటా ప్రచారం నిర్వహించిన కూటమి అభ్యర్థి పసుపులేటి నాగమణి



అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలం గూడెం గ్రామంలో కూటమి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పసుపులేటి నాగమణి ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. గురువారం గ్రామంలోని సంతతో పాటు ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి మద్దతు కోరారు.ఈ సందర్భంగా గొలుసు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. గ్రామంలోని సమస్యలను గుర్తించి, మౌలిక సదుపాయాల కల్పనతో పాటు సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని తెలిపారు.ఈ ప్రచారంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

— Reporter Lammasingi Raju

రత్నపూర్ గ్రామానికి త్వరలోనే బీటీ రోడ్డు..ఎమ్మెల్యే అనిల్ జాదవ్



గ్రామస్తులకు భగీరథ నీరు అందేలా అధికారులకు ఆదేశాలు

తలమడుగు మండలంలోని మారుమూల గుట్టపై ఉన్న గిరిజన గ్రామం రత్నపూర్ రోడ్డును సోమవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గత 15 రోజులుగా భగీరథ నీరు రావడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి మంగళవారం నుంచే నీటి సరఫరా పునరుద్ధరించాలని ఆదేశించారు. అదేవిధంగా రోడ్డు కాంట్రాక్టర్‌తో మాట్లాడి పనులు వెంటనే ప్రారంభించాలని సూచించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో కేసీఆర్ హయాంలో మారుమూల గుట్టపై ఉన్న రత్నపూర్ గ్రామానికి సైతం భగీరథ నీరు అందించడంతో పాటు గ్రామస్తుల రవాణా సౌకర్యార్థం రూ.4 కోట్లతో బీటీ రోడ్డు మంజూరైందని తెలిపారు. త్వరలోనే రోడ్డు పనులు పూర్తి చేయించి గ్రామస్తులకు బీటీ రోడ్డు అందుబాటులోకి తీసుకువస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

— M.SHIVA KUMAR

RELIGION

తణుకు కపర్ధేశ్వర ఆలయంలో కార్తీక సోమవారం భక్తుల రద్దీ, ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ప్రత్యేక పూజలు



తణుకులోని పార్వతీ సమేత కపర్ధేశ్వర స్వామి ఆలయంలో కార్తీక చివరి సోమవారం సందర్భంగా భక్తుల భారీ సందర్శన నెలకొంది. ఈ పవిత్ర సందర్భంలో భక్తులు ఆలయాన్ని సందర్శించి స్వామివారికి నమస్కరించారు.

ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకొన్నారు. ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి దైవ ప్రసాదం పొందారు. అభిషేకాలు చేసిం భక్తులకు దర్శనం కల్పించారు. భక్తుల శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.

— Mantha Bhanuprakash

POLITICS

తణుకు మున్సిపల్ ఎన్నికల తుది దశలో ప్రచారం వేడెక్కింది



తణుకు నగరంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం ఇప్పుడు తుది దశకు చేరుకుంది. ఈ నెల 26న ఛైర్మన్ పీఠానికి పోలింగ్ జరగనుండటంతో, 42 వార్డుల్లోని అన్ని అభ్యర్థులు ఓటర్లను ఆకర్షించేందుకు ఇంటి-ఇంటి ప్రచారాలు, ర్యాలీలు, సమావేశాలు వంటి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు మద్దతు సేకరించడానికి ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. ర్యాలీలు, సమావేశాలు, ఇంటి-ఇంటి సందర్శనల ద్వారా ఓటర్లతో ప్రత్యక్షంగా మాట్లాడి, తమ వాగ్దానాలు, కార్యక్రమాలు తెలియజేస్తున్నారు.

మంగళవారం సాయంత్రం 5 గంటలకు ప్రచార గడువు ముగియనుండటంతో, రాజకీయ వాతావరణం వేడెక్కి, అభ్యర్థుల మధ్య పోటీ మరింత తీవ్రతను పొందింది. ఎన్నికల ఫలితాలు ఈ వారంలో ప్రకటించబడతాయి.

— Mantha Bhanuprakash

పొగమంచుతో కమ్ముకున్న గ్రామాలు.. వాహనదారులకు తప్పని ఇబ్బందులు



ఇచ్చోడ: ఇచ్చోడ మండలంలోని దాబా (బి), దాబా (కె), హీరాపూర్, తలమద్రి తదితర గ్రామాల్లో సోమవారం ఉదయం దట్టమైన పొగమంచు కురిసింది. దీంతో రహదారులు పూర్తిగా కనిపించకపోవడంతో వాహనదారులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉదయం వేళ పొలాలకు వెళ్లే రైతులు సైతం పొగమంచు కారణంగా ఇబ్బందులు పడ్డారు. రహదారులపై ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదాల భయం నెలకొంది. సూర్యోదయం తర్వాతే బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్థులు తెలిపారు.

— M.SHIVA KUMAR

పనసపల్లిలో వైసీపీ ప్రచార హోరు ఇంటింటా పర్యటించి ఓట్లు అభ్యర్థించిన ఎంపీపీ లీలా ప్రసాద్



జీకే వీధి మండలం పనసపల్లి పంచాయతీలో సర్పంచ్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థి కొర్ర బాబికి మద్దతుగా ఎంపీపీ పూజారి లీలా ప్రసాద్‌తో పాటు పార్టీ నాయకులు ఆదివారం గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకుంటూ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నాయకులు తెలుసుకున్నారు. సర్పంచ్‌గా అవకాశం కల్పిస్తే గ్రామాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేస్తామని అభ్యర్థి తరఫున తెలిపారు. బ్యాలెట్ పేపర్‌లో ఆరో స్థానంలో ఉన్న టీ సాసర్ గుర్తును గుర్తించి ఓటు వేయాలని ఓటర్లను కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

— Reporter Lammasingi Raju

గ్రామాభివృద్ధికి కొత్త ఆలోచనలతో శెట్టి నాగేశ్వరరావు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తా.. ఓటర్లకు అభ్యర్థన



గూడెంకొత్తవీధి పంచాయతీలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తన ప్రధాన ఉద్దేశమని సర్పంచ్ అభ్యర్థి శెట్టి నాగేశ్వరరావు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాభివృద్ధికి సంబంధించిన అంశాలను ప్రజల దృష్టికి తీసుకెళ్తూ తనకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు.గ్రామంలో తాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు బస్టాండ్ నిర్మాణం, అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధి, కమ్యూనిటీ హాల్ ఏర్పాటు కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను తెలుసుకుంటూ అందరి సహకారంతో పంచాయతీని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని వెల్లడించారు.ఈ నెల 26న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్‌లో 11వ స్థానంలో ఉన్న బ్యాట్ గుర్తుపై ఓటు వేసి తనకు మద్దతు అందించాలని శెట్టి నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

— Reporter Lammasingi Raju

మద్దతుగా వైసీపీ ప్రచారం గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని హామీ



దామనపల్లి పంచాయతీ సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థి కాసులమ్మ ఆదివారం దొడ్డి కొండ గ్రామంలో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి గ్రామస్తులతో మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా కాసులమ్మ మాట్లాడుతూ పంచాయతీలోని గ్రామాలకు అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రహదారుల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానన్నారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని పేర్కొన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో వంతల చంటిబాబు, కొర్రా గోవిందరావు, కొర్రా విక్టర్ బాబు, పాంగి సుబ్బారావు, జూర్రా రమణబాబు, చెదల చిట్టిబాబు, వంతల రాజ్‌కుమార్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

— Reporter Lammasingi Raju

చేయడమే నా సంకల్పం అన్ని గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తా: దొండ కొండమ్మ



జీకే వీధి పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న దొండ కొండమ్మ ప్రజల మద్దతు కోరుతూ తన ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. పంచాయతీ పరిధిలోని గ్రామాల అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.సర్పంచ్‌గా ఎన్నికైతే గ్రామాల మధ్య ఎలాంటి వివక్ష లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి అవసరాలను తెలుసుకుని సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని వెల్లడించారు.ఈ నెల 26న జరిగే ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్‌లో ఐదో స్థానంలో ఉన్న వంకాయ గుర్తును గుర్తించి ఓటు వేసి తనకు మద్దతు ఇవ్వాలని దొండ కొండమ్మ ఓటర్లను అభ్యర్థించారు.

— Reporter Lammasingi Raju

శెట్టి నాగేశ్వరరావు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తా.. ఓటర్లకు అభ్యర్థన



గూడెంకొత్తవీధి పంచాయతీలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తన ప్రధాన ఉద్దేశమని సర్పంచ్ అభ్యర్థి శెట్టి నాగేశ్వరరావు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాభివృద్ధికి సంబంధించిన అంశాలను ప్రజల దృష్టికి తీసుకెళ్తూ తనకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు.గ్రామంలో తాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు బస్టాండ్ నిర్మాణం, అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధి, కమ్యూనిటీ హాల్ ఏర్పాటు కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను తెలుసుకుంటూ అందరి సహకారంతో పంచాయతీని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని వెల్లడించారు.ఈ నెల 26న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్‌లో 11వ స్థానంలో ఉన్న బ్యాట్ గుర్తుపై ఓటు వేసి తనకు మద్దతు అందించాలని శెట్టి నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

— Reporter Lammasingi Raju

అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



గ్రామానికొక అంబేద్కర్‌లా తయారవ్వాలి.. ఆయన ఆశయాల సాధనకు అందరం కృషి చేయాలి

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లు, ప్రాథమిక ఓటు హక్కు వల్లే తాను ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి గ్రామం నుంచి ఒక అంబేద్కర్‌లా ఎదిగే వ్యక్తి తయారవ్వాలని ఆకాంక్షించారు. దేశంలోని అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించాలనే సంకల్పంతో ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని అంబేద్కర్ రచించారని గుర్తుచేశారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

అదేవిధంగా దాభా (కే) గ్రామస్తులు ఎస్సీ కేటగిరీలో ఏర్పాటు చేసిన రోస్టర్ విధానంపై తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కేటగిరీ 1, 2లో మహార్, మాల సామాజిక వర్గాలకు రిజర్వేషన్ల పరంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. ఈ సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించి, రోస్టర్ విధానంపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున ఈ అంశంపై ఒత్తిడి తీసుకొస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

— M.SHIVA KUMAR

గుడుంబా స్థావరాలపై పోలీసుల ఉక్కుపాదం.. 300 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం.



గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

తండాల్లో గుడుంబా స్థావరాలపై పోలీసుల ఉక్కుపాదం.. 300 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం.

మహబూబాబాద్ జిల్లాలో అక్రమ మద్యం తయారీ, విక్రయాల నియంత్రనే లక్ష్యంగా పోలీసులు ఆదివారం మరిపెడ, మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో విస్తృతంగా తనిఖీలు, దాడులు నిర్వహించారు.

మరిపెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుర్రపు తండా, మంచా తండాల్లో ఎస్ఐ వెంకన్న సిబ్బందితో కలిసి గుడుంబా తయారీ స్థావరాలపై దాడులు చేశారు. గుడుంబా తయారీలో ఉన్న ముగ్గురిని గుర్తించారు. సుమారు 300 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి, 25 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు.మహబూబాబాద్ టౌన్ పరిధిలోని బాబు నాయక్ తండాలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించి, నంబర్ ప్లేట్లు లేని ఐదు ద్విచక్ర వాహనాలు, 25 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నారు. తండా పెద్దలతో సమావేశమై సైబర్ నేరాలు, మోటార్ వాహన నిబంధనలు, బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు.

అక్రమ మద్యం తయారీ, విక్రయాలకు పాల్పడేవారి పై కఠిన చర్యలు తీసుకుంటామని, గుడుంబా వంటి మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రత్యేక నిఘా కొనసాగిస్తామని ఎస్పీ డాక్టర్ శబరీష్ తెలిపారు. ప్రజలు అక్రమ కార్యకలాపాల సమాచారాన్ని వెంటనే పోలీసులకు అందించాలని సూచించారు..

— Bommeraboina Hareesh, Warangal